# ప్రెస్‌నోట్

# వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో సబ్జెక్టు కాంట్రాక్ట్ ఉద్యోగాలకు

# ఈనెల 18న వాకిన్ ఇంటర్వ్యూలు

ఎచ్చర్ల, ఏప్రిల్ 9: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో సెమిస్టర్ ప్రాతిపదికన సబ్జెక్ట్ కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పనిచేసేందుకు అర్హత గలిగి, ఆసక్తి వున్న అభ్యర్థులు ఈనెల 18న వర్సిటీలో నిర్వహించే వాకిన్ ఇంటర్వ్యూలకు హాజరుకావాలని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్.ఎ. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఇసిఇ, సిఎస్ఇ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల్లో సబ్జెక్టు కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పనిచేయాల్సి వుంటుందన్నారు. వీటికి సంబందించిన పాఠ్యాంశాలలో అభ్యర్థులు ఎంటెక్ డిగ్రీ ప్రథమ శ్రేణిలో (60 శాతానికి పైగా మార్కులతో) ఉత్తీర్ణులై వుండాలని అన్నారు. సబ్జెక్టు కాంట్రాక్టు అధ్యాపకులుగా పనిచేసేందుకు ఆసక్తి కలిగివుండి, అర్హులైన అభ్యర్థులు వర్సిటీ వెబ్‌సైట్ నుంచి నమూనా దరఖాస్తు ఫారంను డౌన్‌లోడ్ చేసుకొని వివరాలు పూర్తి చేసి, తమ సర్టిఫికేట్‌లతో వాకిన్ ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన కోరారు.

ఈ వాకిన్ ఇంటర్వ్యూలను ఈనెల 18 వ తేదీన ఉదయం 10 గంటలకు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తామన్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ www.brau.edu.in సందర్శించాలని ఆయన సూచించారు.

కో ఆర్డినేటర్, మీడియా రిలేషన్స్ విభాగం
డాక్టర్ బి.ఆర్.ఎ.యు, శ్రీకాకుళం